# మహమ్మదు - వివాహ సమస్య

"హరి"

౧

ఎడారిప్రక్కనున్న జమ్ముతో నేయబడ్డ ఆ చిన్న పర్ణకుటీరాంగణమున జమ్ముచాపమీద, దేన్నో ఆలోచించుతున్నట్లుగా చేతిలోవున్న చిన్న కర్రముక్కను ఇటూ అటూ త్రిప్పుచు జడలు బారిన రాగివెంట్రుకలతో, మాసినగడ్డముతో మొలకుమాత్రము ఒక కౌపీనము ధరించి ఆసీనుడైయున్నాడు మహమ్మదు. ఇంతలో ఖడీజా (మహమ్మదు ప్రథమభార్య) వచ్చి, "మన ఆబూతాలేబుకు పొయ్యే ప్రాణము వచ్చే ప్రాణమూనట కబురొచ్చిదండీ.

మ:-ఆ! వాస్తవమేనా? ఆల్లాహో అక్బర్.

ఖ:-ఆ: ఔనండి. అదిగో రహీమ్‌వచ్చి చెప్పాడు.

మ:-ఖడీజా పోదాము, పద- మన ఆబూతాలేబు దగ్గరకు.

ఖ:-నాకూ కొంత సుస్తీగానేవుంది. అయినను మనల నర్థం చేసుకుని సకలము త్యజించి వచ్చిన తమ శిష్యుడుకదా మన ఆబూతాలేబు.

(ఖడీజా మహమ్మదులు వెళ్ళేరు. మహమ్మదు పరిచర్య చేయగల్గినంత చేసేడు. విధి మారదుగదా! ఆబూతాలేబు మరణించెను. మహమ్మదు, బోరమని గొంతెత్తి యేడ్చేడు.)

౨

[కుడిభుజములా తోడుగానుండే శిష్యుడు మరణించిన తర్వాత మహమ్మదు చింతాక్రాంతుడై మరీమరి శిష్యాలాపనముతోనే కాలంగడుపుతూ ఈశ్వర ధ్యానాన్నిగూడ మరిచేవాడని చెప్పవచ్చు; అంటే ధ్యానములోగూడ శిష్యునిగూర్చియే భక్తుడగు మహమ్మదు విలపించుచున్నాడని రోజులు గడవక మానవుగదా. ఐదురోజులు గడిచాయి. రోజుకురోజుకు మరికొంత హెచ్చయ్యేది మహమ్మదుకు దుఃఖము. ఏదోరోజున (జమ్ము చాపమీద మోచేతినాని, తలను పాణితలముపైనుంచి ప్రక్కకుపరుండి దీర్ఘంగా దేనిగురించో యోచిస్తున్నాడు]

శిష్యుడు:-(వచ్చి, కేలుమోడ్చి నిలువబడి) గురూ అబ్బో మాతా బులాతీహై (తమర్ని అమ్మగారు పిలుస్తున్నారు)

మ:-ఆ! ఖ్యా (తొందరతో లేచి, పక్కతిరిగిన కట్టుబట్ట ముందుకు సరుదుకుని, చాప నొక మూల భద్రపరిచి, చెవులుమీదకు వచ్చిన కురులను వెనుకకు సర్దుకుంటూ) వస్తున్నా. (అంటూ లోనికేగెను)

చాపపైపరుంది ఖడీజా. మహమ్మదు రాకకై చూచుచున్న ఖడీజామోము, మహమ్మదుయెడల ఖడీజాకుండే ప్రేమను వెల్లడించింది. మహమ్మదునుచూచి చిరునవ్వునవ్వి కరాలుమోడ్చి పెదవులు నాలుకతో తడిపి దేనినో చెప్ప సూచనగా పైకి క్రిందికి ఆడించి "శె...ల...వు" అంది ఖడీజా. కన్నీటిచుక్కలు రెండు రెండు కొలకుల చివర్లకు వచ్చి ఖడీజా చెప్పదలచిన చివర సందేశాన్ని వెలిబుచ్చినట్లనిపించాయి మహమ్మదుకు.

'అవ్యాజమైన, నా యనురాగము మీ యెడల చూపుటకు తమ, ఏకేశ్వర విశ్వాసము, సత్యాన్వేషణము, ప్రవర్తనమే కారణములు...నాధనము, జీవితము మిమ్ము భర్తగాచేకొంటయే సద్వినియోగపడి ధన్యమైనది' అనే ఆచివరకు రెండు వేడి కన్నీటిబొట్టులు పల్కుతుంటాయ్ ఖడీజా' అంటూ మహమ్మదు ఆమెదండపై చేయివేసి మెదిపిచూచి, బుగ్గపై నాలుగువ్రేళ్లు తిరుగవైచి చూచేటప్పటికి వేడి చిహ్నలు కనబడలే చల్లగా మారిపోయింది ప్రేమమయి శరీరం. మహాభక్తుడై నటువంటివాడూ, జనాళికి ప్రతికూలంగా సత్యభేరిని మ్రోగించుతూ ఏకేశ్వరత్వాన్ని స్థాపింప సాధించిన మహాభక్త వీరాగ్రేసరుడగు మహమ్మదు తన భార్య మరణముచూచి స్థంభించిపొయ్యేడు. ఒకక్షణకాలం పోటుపాట్లు, పొలిమేరలు లేని మధుర గాన సంధాయకమగు దాంపత్యానురాగాన్ని తానెల్లా అనుభవించాడో తరంగాలుపై తరంగాలుగా అతని స్ఫురణకువచ్చాయి. (తలపంకించుతూ ఖడీజా శవమున్న చాపపై చదికిలబడి ఖడీజా గుణాల్ని తలపోసుకుంటూంటే దానికి తోడుప్రియ శిష్యునిమరణము ఊహకు తగిలింది. దుఃఖము మరింత పొంగిపొర్లింది. లేచి మరొక గదిలోకి వెళ్ళేడు. తలుపు వేసుకుని కొంతసేపటికి వచ్చి, చక్కబెట్టించాడు.)

3

తమకు దుఃఖ మెంత వున్నప్పటికి పరుల సుఖాన్ని కోరే గుణము మహాత్ములసొమ్ము గనుక-మహమ్మదు తన దుఃఖాన్ని దిగ

క్రమింగుకొని ఏకేశ్వరత్వాన్ని వివరిగాబోధించడం ప్రారంభించేడు. పూర్వములాగ-ప్రతికూలంగా లెక్కలేనన్ని కష్టాలువచ్చాయి. మహమ్మదు నాల్గురోడ్లు కలిసేవద్ద,పదిమంది కూడునేచోట ముఖాన్నుండి తేజము వెలువడుతూవుంటే, నది ప్రవహించుతున్నట్లుగా క్రొత్తక్రొత్త విషయాలే చెపుతూవుండేవాడు. క్రొత్తకు మనుష్యులాకర్షింపబడుచుండేవారు. ఆయన బోధించుచుంటే "తిండికిలేక మనము చస్తూంటే వీడిగొడవ వీడిదిరా" అని కొందరు, "చలిచేత చస్తూంటే పైనిండ కొంచము బట్టలేదుగాని వీడిదేదోబోధరా" అని మరికొందరు. "దినమెల్లా ఖర్జూరపుతోటల్లో వళ్లొంచి పనిచేస్తూ క్షణకాలం కాలుచాచుకోడాని కెత్తేనే యజమాని కేకలువేస్తూ మండిపడి పోతాడుగదా- వీడు రోజు కేడుసార్లు తొమ్మిదిసార్లు ప్రార్థించమంటాడు. వీడికి పనా! పాటా!" అని మరికొందరు; ఇల్లా-రకరకాలుగ వారివారి కష్టాల కనుగుణ్యంగా విసుక్కుంటూ పొయ్యేవారు. కొంతమంది 'దేవు డెల్లాగుంటాడని, దేవుణ్ణి ప్రార్థిస్తే సృష్టిగతి మారుతుందాని, ప్రార్థనలు పడిపడి ఆయనకు వినబడేలా పైకి అలవక పోతే సృష్టిని నాశనము చేస్తాడా' అంటూ రకరకాలుగా ప్రశ్నించేవారు. మరి కొంతమంది మాత్రము దేవుడు గుణగణాల్ని చెపుతూవుంటే నాలుక కరుచుకొంటూ, తలలూపుతూ, ప్రక్కన్నేహితులతో చెప్పతూ, చేసినతప్పలు జ్ఞప్తికిరాగా తపిస్తూ కన్నీళ్లువస్తుంటే పైబట్టలతో తుడుచుకుంటూ తీక్ష్ణమైన సూర్యకిరణాలు మండిపోతూ ప్రసరిస్తున్నా, విసుగూ విరామములు లేకుండ మహమ్మదునల్లే చూచేవారు. మెట్టుకు చాలామంది మాత్రం శ్రద్ధగావుంటూ తడవతడవకు కొంతమంది మహమ్మదు గుంపులో కలిసిపొయ్యేవారు.

౪

[ఒక పౌరుడు మరొకపూజారి ఖర్జూరము తయారుచేసే ఆ ఫ్యాక్టరీకి కొంత దూరముగా నిలబడి]

పౌ:-మహమ్మదు భక్తుడుగదా ప్రథమభార్య పోయింది ఏమి చేస్తాడో!

పూ:-మహాభక్తుడు. ఆయనక్షేంగావాలి. అల్లా నామం, జపిస్తూ కూర్చొంటాడు. అదే ఆయనకు సర్వస్వమున్నూ.

పౌ:-ఆ (ఉద్రేకంతో) ప్రథమభార్యపోతే అల్లే కూచొంటాడని అనుకోవడం ప్రపంచజ్ఞానం తక్కువైన భక్తుడవనీ, సామ్రాట్టవనీ, రాజ్యాంగవేత్తవనీ స్త్రీలవిషయం వచ్చినప్పుడు కాస్త తలనొడ్డి తదనుగుణంగా ప్రవర్తిస్తాడు. "జ్యాన్‌ది బాప్టిస్టు" రోమను చక్రాధిపత్యము వహించిన ఆంటోని, వీరుడైన నేప్సను స్త్రీలకారణంగానే నాశనమయ్యారు. మహమ్మదు మాత్రం ఊరుకుంటాడా? స్త్రీ ఎవర్తైనాచిక్కితే ఏదో యెత్తువేసి మళ్లీ పెళ్ళిచేసుకుంటాడు.

పూ:-ఉద్రేకంతో చెప్పిన వుపన్యాసాలు ఉప్పెనలాటివి. నువ్వు చెప్పింది సాధారణ ప్రపంచానికి వాస్తవమే. స్థూలంగా చూస్తే నీదృష్టికూడా మారుతోంది. ఆయన పెండ్లి గనక నిజంగా చేసుకుంటే అదొక ఆదర్శ ప్రాయమవుతుంది. దానికి తగిన కారణాలుంటాయి. పైవాళ్లకుకూడా తగిన కారణాలు లేకపోవు. అల్లాగే ప్రపంచములో తప్పలు అని సంఘముచేత పరిగణింపబడు కొన్ని పనులకు తప్పని సరియైన కొన్ని కారణాలుంటాయి. ఫలితాలుకూడా వుంటాయి. అవి చెయ్యకపోతే వ్యక్తులూ వ్యక్తులూ నాశనమవడమే కాకుండా కుటుంబానికి కుటుంబానికి, సంఘానికి సంఘానికి ద్వేషాలు ప్రబలుతాయి, ఒకరియెడల మరియొకరుకు ప్రేమానురాగ విశ్వాసాలుండవు.

ఇంతకూ తన్నుగాక, తతిమ్మావారిని విమర్శించుకోవడం సుళువంటారుకదూ. కాని నామతములో సత్యమాడ్డం సుళువంటారుకదూ కాని నామతములో సత్యమాడ్డంకంటె అసత్యమాడ్డం ఎంతకష్టమో, తన్ను విమర్శించుకోవడం కంటె యితరులను విమర్శించుకోవడమంత కష్టం. అనుభవంమీద తేలవలసిన విషయమిది ప్రపంచాన్ని ఏరకము సులోచనాలతో చూస్తే ఆరకంగా కనబడతాయన్న మాట నిబద్ధనవలసి వస్తోంది అంటూ ఓ వుపన్యాసాన్ని కురిపించాడు (ఎన్ని వుపన్యాసాలు కురిపించినా కుక్షింభరత్వమంటూ వుంది కదూ? దానికని వాళ్ల త్రోవను వాళ్లు పోయారు.)

[అందుకనే కామోసు మహాసామ్రాట్టు ఎడ్వర్డు ది ఎయిత్ స్త్రీకారణంగా రాజ్యాన్నిత్యజించాడు. రాజ్యాంగవేత్తయగు మన నెహ్రూకు రెండవపెళ్లంటూ హుబుక్కు బయల్దేరింది. ఆయన వదేటియని గట్టిగా చెబుతోన్నా. ఇల్లాగే వుంటుంది కలికాలం]

౫

ఆమె నిరుపేద. దానికితోడు తల్లీదండ్రీకూడా లేని అనాథ. అంత అప్యాయంగా చూచువారు కొకపోయిన కాస్త గంజిపోసే బంధువులైనా లేరు. కాని కాస్త ప్రపంచజ్ఞానం అంటూవుంది ఆవిడకు. మహమ్మదు బోధన లాలించి మహమ్మదును చేపట్టాలనే ఆశా ప్రపంచాన్ని వాసంచేసేది, ప్రతికక్షుల భీకరత్వానికి లొంగిపోనట్టి మహమ్మదు ఆమె నిరాదరత్వాన్నిచూచి వివాహం చేసుకున్నాడు. జగత్పతియగు సర్వేశ్వరుడుండ, అనాథులులేరని బోధించాడు. ఆమె పేదరికొన్ని రూపుమాపాడు. కొంతకాలం గడి

చింది. మహమ్మదు మహమ్మదులాగే వున్నాడు ఎలా మారిపోతాడు తాళంవేద్దామని ప్రపంచము చూస్తున్నా. అడ్డంగా మాడిందిలోకం!

స్నేహితుడు, అనుచరుడునైన ఒక శిష్యునిపై ప్రేమ వీడజాలక అటు చేసినచో తన నావిప్రచారానికి గోడలు అడ్డొస్తాయని కాబోలు మూడో పెండ్లికూడా చేసుకొన్నాడు జితేంద్రియుడగు మహమ్మదు. జితేంద్రియుడంటే ప్రపంచము నమ్మతుందా! జితేంద్రియత యంటే ప్రపంచపుటూహ ఏమిటో!

మనుష్యులు ఏచోటమూగినా, వారి, గుసగుసలు మహమ్మదు పెండ్లిగురించే నాల్గురోజులున్నూ. "మాట్లనుకుంటున్నావా! పెండ్లి అంటె ఏమిటనుకొంటున్నావు ఎవడైనా అంతే"అని కొందరు, "మమకారంచేత కాదురా మహమ్మదు పెండ్లిచేసికొంట పాపమా బిడ అనాధ-కురూపి ఆమె నిరుపేదరికం పోగొట్టడాన్కి పెండ్లిచేసికొని వుంటాడని కొందరు, (పెండ్లిచేసికోకుండా ఓకామెను ఇంట్లో పెట్టి పోషింతున్నా, ప్రపంచం ఏమనుకుంటుందో ఎవరెరగరు) రకరకాలుగా చెప్పుకుంటుండేవారు. మహమ్మదు అనుచరులు కనబడ్డప్పుడు" అయిందోయ్ అయ్యింది మహాభక్తుడంటారుకదా మరో పెళ్లి చేసుకోవలసిన అవసరం వచ్చిందా! భక్తునికి పెండ్లి ఎందుకో!' అంటూ ఎత్తుపొడుపు మాటలంటూ చప్పట్లుకొడుతూ కేకపెడుతూ వుండేవారు. భక్తులంటే పెండ్లిచేసుకోగూడదనే మాయా ప్రపంచపుటూహ.

ప్రతికూలంగావున్న ప్రపంచానికి వెనక్కిచూడకుండా యధార్థంకొరకు పోవడం సంస్కర్తలసొత్తు. మహమ్మదు మరొక స్త్రీని పెండ్లిచేసుకొన్నాడు. ఆమెపేరు అయేష. కాలం గడిచిపోతుంది. మహమ్మదు మారిపోలేదు.

మహమ్మదు రోజుకు పదిసార్లయినా ఖడీజా! ఖడీజా!అంటూ ఆమె గుణగణాల్ని స్మరిస్తూ వుండేవాడు.

అయేష:-ఖడీజా అంటూ అట్టే కలవరిస్తూ వుంటారు. ఆమె నా
కంటెను పవతియా? ధనికురాలా? అని అడిగింది మహమ్మ
దును. (చాపమీద కూర్చొన్న మహమ్మదు చేత్తో గడ్డం
దువ్వుకొంటూవుంటే ఆమెకూడా ఆయన ప్రక్కనకూర్చొని
చాపుకొనియున్న మహమ్మదు కాలి బొటనవ్రేలిగోరు తన
చేతితోతీసి వేయడాన్కి ప్రయత్నిస్తూ.)

మహమ్మ దెట్టివాడు? తల్లిగర్భములో నుండగనే తండ్రి జీవితాన్ని సరిపుచ్చాడు, పుట్టిన కొంతకాలంకు ఆధారంగావున్న తాతగారు కైలాసానికేగాడు. ఆరోయేట తల్లికూడా మరణించింది. నిరాధారుడు-పసివాడు-దాది పెంపకము. ఎడారివాసము.

సంకుచిత భావాలతో తనున్న దేశమే ప్రపంచమనుకొంటూ కాలభరంచేత నియంతగానుండి తన కిపుడున్న గొప్పతనము తలంచుకొంటూ పూర్వము బానిసయగు తనతల్లిపేరు చెప్పకొనుటకు సిగ్గుపడినట్టి హిట్లరుకాదు మహమ్మదు. లోకాన్ని ఆవరించుకొనే విశాల భావాలు కలవాడు. ప్రపంచములోనుండే అందరు తన సోదరులనియు కూలీ-నామేస్త్రీ రైతు-జమీందారు, పేద-ధనికుడు, అజ్ఞాని-జ్ఞాని రూపి-కురూపి అను భేదాలుపాటింపకుండా ఒకేచోట ఏకేశ్వరుని ధ్యానించు హక్కుకోరే లోకోత్తర మహాభక్తవరేణ్యుడు మహమ్మదు. (అమాయకురాలగు తనభార్య ప్రశ్నలకు వారకంటితో అయేషానుచూస్తూ దేన్నో యోచిస్తూంటే.)

అయేషా:-ఖడీజా కేడుగురుబిడ్డలుకూడాను. మీకంటె ఇరవయ్యేళ్లు
పెద్దది. ఏమండీ ఆబిడంటే మీకంత ప్రేమేమిటీ? పురుషులు
క్రొత్తవస్తువులంటే ప్రియులనిచెప్తారు. మీకంతా తిరుగు
మరుగు (తురకపద్ధతి)

మ:-(కాలు మడచి కొస్తజరిగి) అయోషావీపుపై చేతితో తట్టి, తలపై చేతితో నిమురుతూ) అయోషా. అమాయకురాలవు- జరిగిపోయిన విషయాల్ని మరీమరీస్మరించుకోడం, వల్ల జరుగబోయే విషయాలకు ఆయుర్దాయం బలం ఫలం ఎక్కువౌతోంది. నీమీద నాకు ప్రేమలేనిదే నిన్నెల్లానే వివాహమాడితిని? నాప్రేమకు నిమ్నోన్నతములు. నికృష్ట ఉత్కృష్టతలు, భూతభవిష్యత్తులు, రూపారూపములు, దరిద్రమూ, కష్టాలు ప్రజాందోళనాలు అడ్డురాలేదు. నాకేగాదు. పునీత ప్రేమికుల కందరకు నట్లే. నేను ఖడిజాను స్మరిస్తూన్నానంటావా? నిజమే ఆబిడనాకు అనీ దేవత లోకములో నాకెవ్వరు ఆశ్రమమిచ్చింది. (ఉన్నతమైన భావాలు, విశాలమైన ఊహలు, పరోప కారశీలము గల్గియు దరిద్రు లగుటవలన ఎందరెందరు వాటికాహుతి యయ్యూ లోకమునకు తెలియకుండిగో గణనాతీతము) ఆగర్భ దరిద్రుడనై, అనాధుడనై తిరుగు నాకు తన హృదయమిచ్చి రమ్మంటూ ప్రేమాహ్వనమంపి నన్ను ధనవంతునిగా చేసింది లోకులంతా విధర్మిదుర్మార్గుడు మతాంతరుడు అని పొక్కిపోసుకొంటూ ద్వేషిస్తూ చంపుటకు సైతము సమకడ్తూండే క్లిష్ట పరిస్థితుల్లో నన్నామె వివాహంచేసుకుంది. నాధర్మాన్ని స్వీకరించి, నాప్రథమ శిష్యురాలై నా ఆశయాల్ని గ్రహించి ధైర్యోత్సాహాలు పురిగొల్పేది.

సీ॥ ఏ యమామృత ప్రేమ యీ యధమాంధుని
కేతోడుగాగ పునీతమయ్యె.
ఏసుదతి మధుర భాసురంబగు క్రీడ
లాదర్శప్రాయమై యలరుచుండె.
ఏ మానిని యచలధీ మార్దవితాకుటన్
యీచీకు మనము జితేంద్రమయ్యె.
ఏ ప్రియకుసుహృదయ మెలిమియో మనము కు
ఆయమకే పూజననవరతము.
గీ॥ సేతు మన సారబ్రతుకంత జీవమంద

......................

అంటూ ఆలాగే నీలోనుకొన్ని సుగుణాలున్నాయి. వాటిని కూడా స్మరిస్తానేటప్పటికి (అయోషా మహమ్మదు పాదాలు పట్టుకొని) నాతర్వాత నాలాంటి ఆమెను ఇంకొంతెను వివాహము చేసుకొంటారన్నా మాటేను అంది. (అంతలో ఎవ్వరో కొందరు వచ్చారు దేవుణ్ణిగురించి, మహమ్మదు ప్రచారంచేసే మతంగురించి సందేహాలు తీర్చుకోడానికి) మహమ్మదు మరికొన్నిచాపలు తెచ్చి ఆచిన్న అరుగులుమీద చోటు చాలదని వేశేడు వాకిట్లో. అందరు కూర్చున్నారు ఏదో చర్చ జరిగింది.

౬

(ఎంత దూరాన్నుంచి వస్తున్నారో తెలియదు ఒంటెలపై నిద్దరు. ఒంటెలమీద వర్తకుల సరకులు దిట్టంగా వున్నాయి. భోజజన సామాను వుండే వుంటుంది. కొంచెం దూరంలో ఎడారి

మధ్యనున్న ఓయసీసుదగ్గరకు వెళ్లుచున్నారు విశ్రమించడానికి. కూలీలు మండే ఎండలో పనిచేసిపనిచేసి అలసి మధ్యాహ్నం ముంతల్లో నున్న గంజిత్రాగుటకు చెట్లనీడకు జేరడం మనుష్యుకు తట్టింది. ఆయ రేబియనులను చూస్తే, పాపం! కావలసిన వంటసరకులను సమకూర్చు కూలీలకు తిండిగంజి. వర్తక సరకులను సమకూర్చు అరేబియనులకు ఒంటె వాసము, ఎండబాధ గతి.

ఒకడు:-మహమ్మదు మహా భక్తుడే అనుకొంటూ, చాలా మంచి విషయాలు చెప్పుతున్నాడురా! కాని పేదలదుస్థితి గురించి కూడా ఆలోచిస్తే చాలా బాగుండేది అని రెండోవా హెచ్చరించేడు. ఏమంటావ్ అంటూ అతనివంక చూస్తూ

రెండోవాడు:-(ఒంటెమీద అటుఇటు సర్దుకొంటూ) వాళ్లని నేను నమ్మనురా. ఇల్లాగే వస్తుంటారు. కష్టపడి బ్రతకలేని వాళ్లు, ఏద్దైన తలపెట్టి అపజయము పొందినవాళ్లున్నూ. సరే నువ్వు చెప్పినట్లు భక్తుడనడానికి ఎల్లా చెల్లుతుందిరా! వాడి కంటె పెద్దదాన్ని పెళ్ళిచేసుకొన్నాడు పెళ్ళాం అన్నాడు. అంతలోకే మరొక స్నేహితుడి పెళ్ళాన్ని వుంచుకొన్నాడు. మరొకదాన్ని స్నేహితుడిమీద ప్రేమ వదలలేనని వంక పెట్టూ దాన్ని కూడా పెండ్లిచేసుకొన్నాడు. జంకుగొంకు లేక నలుగుర్ని పెండ్లచేసుకున్నా వాడేమో మహా భక్తుడని వాడిని పొగుడుతున్నావు. మానవసేవయే మాధవసేవ అంటూ అబిచే మతాధికర్తలు మానవ ప్రేమ మరిచి దేశాన్ని కూలదోస్తున్నారు. తోడి మానవులను కష్టాలు పాలుచేస్తున్నారు. సహజముగు మానవ ప్రేమకు స్వస్తి చెప్పుచున్నారు. పైకి ఎవరైనా చెప్తారు అందరూ తోడి సోదర్లేయని, నేనే కనక వాళ్ళందర్ని ఒక్క యేటుకు నరుకగల వాడనయితే మూలంతో నాశనం చేసి రక్తపాతం గావించనా! అంటూ నిప్పుల్లాగ ఫిరంగ మ్రోతల్లాగ ఆవేశంతో ఒక లెక్చరురిస్తాడు.

మొదటివాడు:-చాలా బాగా చెప్పావుకొని ఆవేశంతో కూడిన వుపన్యాసాలుహుక్కు అంటారు తెలసిందా? మానవుడు సంపూర్ణుడు కాదు. మానవులతో నిండిన ప్రపంచం గూడా అల్లాంటిదే. లోపాలు కల్గినవాడు మానవుడు సామాన్యంగా యుగయుగాలనుండి కూడా సకలం అలాగే నడుస్తోంది. దానికని మహమ్మదును దూషించడం ధర్మం కాదు. మహమ్మదు మహా ఉదారశీలుడు. యదార్థ హృదయుడు. ఏకేశ్వరవాది. మహా భక్తుడు. ఆయన పెళ్ళి చేసుకొన్నాడంటే దిక్కులేనివారి దరిద్రం తీర్చుటకు కష్టాల్లోవున్న వార్ని కష్ట విముక్తులు గావించుటకు తనకుతప్పని సరియైనప్పుడు, తనలాగ వివాహము చేసుకొనే వ్యక్తులూ తెగలూ తన భావికాలపు ప్రపంచము నాశనం అయేటప్పుడు చేసుకొనేవాడు. ఆయన్నా విధంగా అంటే మన కండ్లు ప్రేలిపోతాయి. మన్లోలాగ నెలకొకళ్ళి చేపట్టడం, గర్భం దాల్చగనే ప్రపంచ కష్టాలికి ఆహుతి చెయ్యడు.

మహమ్మదు ప్రేమ It is not birth but worth మనలాంటి బానిస నేలా ప్రేమించాడో బిడ్డలాగ చూశావా? ఆయన "వివాహములు విషయ వాంఛలకొరకే కాదు ధర్మ చింతనం కొరకనే వాడు. (యువతులను అనేక విధములగు అమానుష కార్యములకు లోబర్చుచు సకల బాధలు పెట్టునాజీ సిద్ధాంతములు దానికి ఎదురుపోటీ) దరిద్ర స్త్రీలను ఎంతో ఆదరించుతూ నోరారా మాట్లాడలేని ధర్మోపదేశకులుగ చేసాడు. ఎరుగవురా?

**అల్లాహో అగ్బర్—యోహై బోమా—**God is great పరమేశ్వరుడు పరమోన్నతుడు అని బోధ చేసేవాడు తన్నందరు కొట్టడానికి వెళ్తే అనుచరులు పారిపొయ్యారు. అల్లాహో అగ్బరంటూ ధైర్యంతో నిలబడ్డాడు. నరకబోయిన ఆయ్‌జాను, మహ్మదు కాళ్ల మీదబడి మతము స్వీకరించాడు. మొన్న చూడలేదురా! అని అల్లాహో అగ్బర్ — మహమ్మదుకు జయ్ అనే సరికి (రెండోవాడు కూడా పళ్లుమరిచి) నాకళ్లు తెరిచినయ్యిలే. నాకు తెలిసిందే కొదన్న మాట ప్రపంచంలో వుండేది. ఇతర్లను కొనే మాటలవల్ల మానవహృదయ పరివర్తన గురించ లేమన్న మాట ఆహా! తెలిసింది. అంటూ పశ్చాత్తాపము పడుతూ మహమ్మదుకు జయ్! జయ్! జయ్! అనేసరికి ఒయాసీసు చేరుకున్నారు. సామాను దింపుకుంటూ ఏదో చెప్పుకుంటున్నారు. తర్వాత విషయము తర్వాత.